# గులాబీ జోరు.. ప్రతిపక్షాలు బేజారు

- బంగారు తెలంగాణలో ప్రజలు భాగస్వాములు కావాలి
- ప్రజా సమస్యల పరిష్కారంపై విపక్షాలకు చిత్తశుద్ధి లేదు
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు



తొర్రూరు: బీఆర్ఎస్‌లో చేరిన వారికి పార్టీ కండువా కప్పి స్వాగతిస్తున్న మంత్రి ఎర్రబెల్లి

రాయపర్తి, అక్టోబర్ 25 : బీఆర్ఎస్‌కు పాలకుర్తి నియోజకవర్గ ప్రజల నుంచి వస్తున్న అ పూర్వ ఆదరణను చూసి ప్రతిపక్షాలు బేజారవుతున్నాయని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. నియోజకవర్గ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం మండలంలోని కాట్రపల్లి, బురహాన్ పల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ గూటికి చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారంలో ఏనాడు దృష్టి పెట్టని ప్రతిపక్షాలు ప్రస్తుత ఎన్నికల సమయంలో చెబుతున్న మాయ మాటలను ప్రజలు నమ్మేందుకు సిద్ధంగా లేరన్నారు. ఈ సందర్భంగా కాట్రపల్లి గ్రామానికి చెందిన మండల సతీశ్ కుమార్, మండల నరేశ్, చిట్యాల సాయికృష్ణ, రాహుల్, ప్రశాంత్, బండారి వంశీ, సురేశ్‌తో పాటు బురహాన్‌పల్లికి చెందిన కౌండిన్య యువజన సంఘం సభ్యులు 60 మంది ఆ సంఘం ప్రతినిధులు బీ బాలరాజు, టీ రవి, డీ రాజు సారథ్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఎన్నికల ఇన్‌చార్జి గుడిపూడి గోపాల్‌రావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఎల్లయ్య, రత్నాకర్‌రెడ్డి, అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

**సమన్వయంతో పనిచేద్దాం..**

పాలకుర్తి రూరల్: విభేదాలను వీడి కార్యకర్తలు పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణా భివృద్ధి, నీటి సరఫరాల శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సూచించారు. బుధవారం మండ ల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండలస్థా యి బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సహాయ సహకారాలతో పాలకుర్తి నియోజకవర్గా న్ని అభివృద్ధిలో ప్రగతి పథంలో ఉంచానని, అభి వృద్ధే ధ్యేయంగా పనిచేశానని అన్నారు. పాలకుర్తి లో ప్రతిపక్షాలకు డిపాజిట్ దక్కదన్నారు. సర్వేల ప్రకారం తాను సుమారు 60వేల మెజారిటీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. పాలకుర్తి మండ లంతో పాటు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. ప్రతి గ్రామంలో గల్లీగల్లీకి సీసీతో పాటు డబుల్ రోడ్లను వేయించానన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇచ్చామన్నారు. బీఆర్ఎస్ సంక్షేమ పథకాలే పార్టీని విజయపథం లో నడిపిస్తాయన్నారు. సీఎం కేసీఆర్ మూడో సారి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీలకు స్థానం లేదన్నారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోతో ప్రజల్లో పార్టీకి ఆదరణ పెరిగిందన్నారు. ప్రతి గ్రామంలో మెజారి టీ రావాలన్నారు. పాలకుర్తి అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లోకి వలసల జోరు సాగుతోందన్నారు. పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండలంలోని తిరుమలగిరి గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ ఖాళీ అవుతోందన్నారు. మంత్రి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన సింగపురం పుష్పగిరి, శ్రీనివాస్, యాకమ్మ, శ్యాం, గాదరి నర్స ఎల్లయ్య, ఈర్ల మహేశ్, గాదరి నవీన్ మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ మదార్, జిల్లా రైతుబంధు సమితి సభ్యుడు జర్పుల బాలునాయక్, గ్రామశాఖ అధ్యక్షుడు కూటికంటి పరశురాములు, ప్రధాన కార్యదర్శి కౌడగాని సుధాకర్, ఎఫ్ఎస్‌సీఎస్ బ్యాంక్ డైరెక్టర్ ఈర్ల రాజు, గాదరి పెద్దాపురం పాల్గొన్నారు.

**కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు**

తొర్రూరు: మండలంలోని పెద్దమంగ్యా తండా కు చెందిన కాంగ్రెస్ యూత్ నాయకులు 70 మంది మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చీకటాయపాలెం గ్రామానికి చెందిన సాధు చంద్ర య్య, తమ్మి మల్లికార్జున్, పల్లె సుమన్, మేర కృష్ణ, పొడిశెట్టి సంపత్, బాలగాని రాజు, పల్లపు యాకయ్య, ఓరుగంటి కుమార్ బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుత ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. భారీ మెజార్టీ కోసం కృషి చేయాలని మంత్రి సూచించారు. పార్టీలోకి చేరిన వారికి తగి న గుర్తింపు, గౌరవం కల్పిస్తామన్నారు.

# ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

- హుజూరాబాద్ గడ్డపై గులాబీ జెండా ఎగరేయాలి
- బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- రాష్ట్రంలో మూడోసారి సీఎం కేసీఆరే
- బీఆర్ఎస్ హుజూరాబాద్ నియోజకవర్గ అభ్యర్థి, మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి
- జమ్మికుంట పట్టణంలోని పలు వార్డుల్లో ముఖ్య కార్యకర్తలతో సమావేశం


మాట్లాడుతున్న మండలి విప్, బీఆర్ఎస్ హుజూరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి

జమ్మికుంట, అక్టోబర్ 25 : బీఆర్ఎస్‌కు కార్యకర్తలే పట్టుగొమ్మలని, వచ్చే ఎన్నికల్లో ప్రతి కార్యకర్తా ఒక సైనికుడిలా పనిచేయాలని బీ ఆర్ఎస్ హుజూరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి, మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి పిలుపునిచ్చారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, హుజూరాబాద్ గడ్డపై గులాబీ జెండా ఎగరేయాలని కోరారు. బుధవారం ఆయన జమ్మికుంట పట్టణంలో పర్యటించారు. మున్సిపల్ పరిధిలోని 11, 12, 16, 22, 30వ వార్డుల్లోని ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో మూడోసారి సీఎంగా కేసీఆర్ ఖాయమని, ఇక్కడ కూడా బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించు కుందామన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, అన్ని వర్గాలకు సముచిత స్థానం దక్కుతున్నదని తెలిపారు. స్వరాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలుకావాలన్నా.. అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలన్నా.. బీఆర్ఎస్‌నే గెలిపించుకోవాల్సినవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని చెప్పారు. 24 గంటల ఉచిత కరెంట్ సరఫరా దేశంలో ఎక్కడా లేదన్నారు. రైతు బీమా, రైతు బంధు, పింఛన్లు, ధాన్యం కొనుగోళ్లు, కేసీఆర్ కిట్లు, గురుకులాలు, కార్పొరేట్‌కు దీటుగా వైద్యం, ఇలా చెప్పుకొంటూ పోతే.. ఎన్నో పథకాలు రాష్ట్రంలో అమలవుతున్నాయని పేర్కొన్నారు. యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పిస్తున్న ఏకైక సీఎం కేసీఆర్ ఒక్కరేనన్నారు. గత ఉప ఎన్నికల్లో ఇక్కడ గెలిచిన ఈటల రాజేందర్ తట్టెడు మట్టైనా పోసిండా.. చెప్పాలన్నారు. పనిచేయని నాయకుడెవరో, ప్రజల మధ్య తిరుగుతూ సమస్యలు పరిష్కరిస్తున్న నాయకుడెవరో ప్రజలే గుర్తించాలని కోరారు. తనను ఎన్నికల్లో ఆదరిస్తే అసెంబ్లీలో అడుగు పెడతానని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.వెయ్యి కోట్లు ఇస్తానని మాటిచ్చారని, రాష్ట్రంలోనే నంబర్‌గా నియోజకవర్గాన్ని తీర్చిదిద్దే బాధ్యత తనదేనని స్పష్టం చేశారు. అభివృద్ధి చేయకుంటే మరోసారి ఓటు అడగనన్నారు. సాదుకుంటరో.. సంపుకొంటరో.. ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. ఆయా సమావేశాల్లో మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు, వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న-కోటి, కౌన్సిలర్లు బిట్ల కళావతి, కుతాడి రాజయ్య, గుల్లి మొగిలి, మద్ది లావణ్య, నాయకుడు మొలుగు దిలీప్, ఆయా వార్డు అధ్యక్షులు, సభ్యులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ కార్యకర్తలు**

కమలాపూర్: మండలంలోని కన్నూరు గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్తలు ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో హుజూరాబాద్‌లో బుధవారం చేరారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు వెల్లడించారు. నూనె మధు, నాగరాజు, పిట్టల నరేశ్, బిల్లరాజు, తౌటం శ్రీరాం, రాకేశ్, వినయ్, చందర్‌తో పాటు 50 మంది బీజేపీ పార్టీకి చెందిన యూత్ సభ్యులు బీఆర్ఎస్‌లో చేరడంతో కౌశిక్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుల్లూరి రాంచందర్ రావు, డైరెక్టర్ సత్యనారాయణరావు ఉన్నారు.


కమలాపూర్ : ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కార్యకర్తలు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్

# పని చేసే ప్రభుత్వం వెంటే ప్రజలు

- జరిగిన అభివృద్ధిని గుర్తించాలి
- వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్
- కక్కిరాలపల్లిలో కాంగ్రెస్, బీజేపీ నుంచి 100 మంది చేరిక

ఐనవోలు, అక్టోబర్ 25 : పని చేసే ప్రభుత్వం వెంటే మేముంటామని ప్రజలు, ఇతర పార్టీల నాయకులు చెబుతూ బీఆర్ఎస్‌లో చేరుతున్నారని వరంగల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ పేర్కొన్నారు. మండలంలోని కక్కిరాలపల్లిలో కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరిక సందర్భంగా కక్కిరాలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల యూత్ నాయకుడు అఫ్రోజ్, బీజేపీ మండల నాయకుడు అజీం, ముస్లిం మైనార్టీ నాయకులతో పాటు సుమారు 100 మంది గులాబీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో వర్ధన్నపేట నియోజకవర్గం ఏ విధంగా ఉండే, గడిచిన పదేళ్లలో ఏవిధంగా అభివృద్ధి చెందిదో తమ కండ్ల ముందు కనపడుతుందన్నారు. గతంలో కక్కిరాలపల్లి గ్రామ పరిస్థితి ఎట్లా ఉంది. ఇప్పుడు కక్కిరాలపల్లి గ్రామ పరిస్థితి ఎట్లా మారిదో కండ్లకు కొట్టొచ్చినట్లుగా కనిపిస్తుందన్నారు. కక్కిరాలపల్లి యువత గ్రామంలో, నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, సంక్షేమాలను గర్తించాలన్నారు. సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. బీఆర్ఎస్ ఎన్నిక సందర్భంగా ప్రకటించిన మ్యానిఫెస్టోకు ఆకర్షితులైయ్యే ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లుగా వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల్లి శ్రీరాములు, జడ్పీ కో ఆప్షన్ ఉస్మాన్‌అలీ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శంకర్‌రెడ్డి, ఆర్బీఎస్ మండల కోఆర్డినేటర్ మునిగాల సంపత్‌కుమార్, మాజీ ఆలయా కమిటీ చైర్మన్ మజ్జి జయపాల్, స్థానిక సర్పంచ్ కే రమేశ్, ఎంపీటీసీ టీ రమేశ్, ఉప సర్పంచ్ ప్రకాశ్, మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, సురేశ్, అరుణ్‌కుమార్, నాయకులు సమ్మరావు, భిక్షపతి, యాకయ్య, అబ్బాస్ అలీ, అజీం, అఫ్రోజ్, సుమన్, హనీఫ్, గోపాల్, రవి తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల సమస్యలను పరిష్కరించాలి

**ఎన్పీడీసీఎల్ సీఎండీ గోపాల్ రావు**

హనుమకొండ సబర్బన్, అక్టోబర్ 25; విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించాలని ఎన్పీడీసీఎల్ సీఎండీ అన్నమనేని గోపాల్ రావు అధికారులకు సూచించారు. బుధవారం హనుమకొండ నక్కలగుట్టలోని విద్యుత్ భవన్ కార్యాలయంలో అదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, అసిఫాబాద్ జిల్లాల ఎస్ఈలు, డీఈలు, ఎస్ఏవోలతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్థిష్టమైన ప్రణాళిక ప్రకారం.. టార్గెట్ అనుగుణంగా మీటర్ సెల్స్ పెంచాలన్నారు. ఉద్యోగులు విధిగా హెడ్ క్వార్టర్లో ఉండాలని సూచించారు. వర్క్ ఆర్డర్స్‌ను పూర్తి చేయాలని తెలిపారు. కాలిపోయిన పనిచేయని మీటర్లను మార్చాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బీ వెంకటేశ్వరరావు, పీ గణపతి, పీ సంధ్యారాణి, పీ మోహన్‌రెడ్డి, వీ తిరుపతిరెడ్డి, సీజీఎంలు సదర్‌లాల్, బీ అశోక్‌కుమార్, మోహన్‌రావు, డీఈ ఐటీ అనిల్, డీఈలు, ఎస్ఏవోలు పాల్గొన్నారు.